# తెచ్చుకున్న ముప్పు

వల్లంపాటి
వెంకటసుబ్బయ్య

జనానికి కూర్చున్నాను.
ఒరే! శంకరం!" అంది నాయనమ్మ.
సంబోధన భయంకరంగా లేకపోయినా
ం కలిగించేలా వుంది.
ఏమిటి?" అన్నాను.
అదేరా! నా కాశీయాత్ర సంగతి..."
క ఆవిడగారు చదువబోయే భారతం
దిగాదు. మహాభారతంకంటే పెద్దదే!
హాభారతం ఆవిడ విసుగు లేకుండా
డం, నేను విసుక్కుంటూ వినడం ఇది
టిసారిమాత్రంగాదు. ఎన్నోసారో
జ్ఞాపకంలేదు. అందువల్ల గం॥ భా॥
మనమ్మగారు, కాశీయాత్ర విషయం నా
ప్రతిపాదించినప్పుడల్లా ఒకే అర్థంగల
బే ఆవిడ అందుకుంటుంది.
వెళ్దూలే!" అన్నాను యీసారిగూడా,
ం కలుపుతూ.
'అదిగాదురా..."
నేను 'వెళ్దూలే' అన్న తర్వాత నాయ
మ్మ ఆవిషయాన్ని పొడిగించడం గత చరి
లో కాగడావేసి వెదికినా జరుగనిసంగతి.
మువల్ల —
'మరేమిటి?" అన్నాను.
'పతంజలిశాస్త్రిగారి భార్య భాగీరథమ్మ
డా వెళ్తోంది. కలసి వెళ్ళాలనుకుంటు
ము.
నాగుండెలు నిలచినంతపని చేశాయి.
కాని అన్నంముద్ద మింగుడుపడలేదు.
రథమ్మగారి మంత్రం పడిందంటే మా
యనమ్మేమిటి, ఎవరి నాయనమ్మయినా
ఆవిడ చెప్పినట్లు చెయ్యాడం తూర్పున
ర్యుడు వుదయించినంత ఖాయం. భాగీ
మ్మంటే యేమిటో అనుకునేరు. భగవద్గీత
క)ను చదివి గీతాచార్యుడయిన ఆ కృష్ణ
మాత్ముడికన్నా గంభీరంగాఅర్థం చెబుతూ
తలవద్ద డబ్బు దస్కం పుచ్చుకోకుండా,
మగటాలుమాత్రం పుచ్చుకునే ఒక పెద్ద

ముత్తయిదువ. ఆవిడగారి శిష్యసింధువులో మా నాయనమ్మ ఒక బిందువు.

కాబట్టి ముంచుకొస్తున్న యీప్రమాదం నుంచి బయటపడాలనినిశ్చయించుకున్నాను.

"వెళ్ళాల్సిందే.. కానీ, డబ్బు లేదే ఎలాగ?" ఇంత స్వల్ప వ్యవధిలో యింత చక్కటి అబద్ధం ఆడగలిగిన నా బుద్ధికుశలతని అభినందించుకున్నాను. అంతేగాకుండా యిక కొన్నిదినాలపాటు యీ కాశీయాత్ర విషయం నాయనమ్మ యెత్తదనుకున్నాను. కానీ నేను తెలుతప్పిన ప్రయాణికుణ్ణని మరు నిముషంలోనే తేలిపోయింది.

"హోరిపిడుగా! అబద్ధాలు కూడానా! పెట్టెలో వందరూపాయలున్నాయిగాద్రటా!" ఆశ్చర్యంతో అంది నాయనమ్మ తలమీదకొంగు సవరించుకుంటూ.

నా స్వంతకళ్ళకుతప్ప, మూడోకన్నుకు తెలియకుండా నేను దాచుకున్న డబ్బు నాయనమ్మ కళ్ళబడిందే!...ఆ డబ్బు ఈనాటిదిగాదు. ఆరునెలల నుండి నా స్వంత ఖర్చులకని శ్రీమతిగారి అనుమతితో పుచ్చుకొని దాచుకొంది. జలనిధులింకనీ, అంబరము బ్రద్దలవనీ, ఇంకా యేమయినా సంభవించనీ, ఆడబ్బు ఒక చక్కని రిస్టువాచీకే వినియోగంకావాలని ఏనాడో ప్రతిజ్ఞ చేసేశాను. డబ్బుకన్నా ఘనంగా ప్రతిజ్ఞను కాపాడుకోవాలిగదా! ...ఎలాగ...?ఆ(... పకపక నవ్వాను.

"ఏమిట్రా అలా నవ్వుతావు?" అంది నాయనమ్మ కాస్త కోపంగా.

"నీమాటకే!" అన్నాను నవ్వులోనుండి.

"ఎందుకూ?"

"అదిగాదు నాయనమ్మా! ఈ సంసారంలో వందరూపాయల నిల్వవుందని నువ్వంటే యేడ్వబోయి నవ్వేశాను. అంతే! నావద్ద యేనాడూ డబ్బువుండదని నీకు తెలుసుగా! అలాంటిది ఇప్పుడు చూశానంటున్నావు. కాబట్టి ఆడబ్బు నాదిఅంటే మనది గాదని, యెవరో స్నేహితుడు దాచమని యిచ్చివుంటాడని నీకుమాత్రం తెలీదా యేమిటి?" అన్నాను.

నన్నుకన్నది మా అమ్మే! అందుకు సందేహంలేదు. కానీ ఆవిడ కని పెంచలేదు. ఆ వుత్తరార్థాన్ని నాయనమ్మకు పంచి ఇచ్చేసింది. నేనంటే ప్రత్యేకాభిమానం నాయనమ్మకు. నన్నెవరైనా యేమైనా అంటే వారికి యెం?లోఇల్లుగట్టి పెరుగన్నం పెట్టి, శిక్షించేది. ఈ అభిమానం నా వివాహానంతరం యెలా నిలిచిందంటారా! అందుకు కారణం మా శ్రీమతే! నేనావిడకెలా నచ్చానో, ఆవిడకూడా మా నాయనమ్మకలాగేనచ్చింది! అందుకే మరి ఇద్దరి మనుమలవద్దకాకుండా మా నాయనమ్మ మావద్ద వుంది.

అలాంటి నాయనమ్మకు యెందుకబద్ధం చెప్పావంటారా? 'డబ్బేం శాశ్వతం? మా.టబద్ధంగా వుండాలిగాని' అన్నారు మునుపటి కవిగో. ప్రతిజ్ఞ చేశాను చూడండి. అంతమాత్రానికే ఆవిడ కాశీయాత్ర నాకిష్టంలేదనేరు. అలా అనుకున్నారంటే మీరు పొరబడ్డారని చెప్పడానికి చాలాచాలా విచారిస్తున్నాను. "డబ్బును గంగలోపోయడం!" అంటారు చూడండి తెలిసినవాళ్ళు! ఇది అదేగదండీ. అంతమాత్రాన నేను కాశీయాత్రలకు విముఖుణ్ణనేయకండి. భగవంతుడు సర్వమయుడు. 'ఇందుగలడందు లేదని సందేహము వలదు' అంగువల్ల కాశీయాత్ర చేసిరావటంకన్నా యేదో వక వస్తువు అని కొనడ. శ్రేష్టంగదా! కానీ నాయనమ్మ ఒప్పుకోదు.

ఈ చిక్కునుండి యెలా తప్పించుకోవడం అన్నది చిన్న సమస్యగా వుద్భవించి పెద్దసమస్యగా ఘనీభవించింది. "పోనీలే! రేపు చూద్దాం" అంటేనా. ఆ చూడడానికీ దినమే మంచి ముహూర్తమంటుంది నాయనమ్మ. బజ్జటులోటు సంగతి నిదేదిద్దామా అంటే మన ధనాగారంలో నిల్వసంగతి నాయనమ్మకు కనబడిపోయింది. ఎలాగ? ......ఎలాగ ...?

"సార్," "సార్ ... సార్ ...," పిలుపుకు తాళంవేశా రెవరో తలుపుమీద.

ఆ ఆగంతకునికి నా మనస్సులో వెయ్యి నమస్కారాలు సమర్పించాను. అతడు కడకు అప్పులవాడయినా సరే తలుపు తియ్యాలని నిశ్చయించుకున్నాను.

కంచంలోనే చెయ్యికడిగి గబగబా తలుపు తియ్యడానికి బయలుదేరాను. తిరిగిచూడ


నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, ధాతు, విస్ఫోటక, వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు
డబ్బీ రు 1-4-0 పోస్టేజిరు 1-1-0
ఎ. ఎ అండ్ కంపెనీ ఆయుర్వేద వమూజం,
పెరిదేవి (PO) నెల్లూరుజిల్లా.

# ★ తెచ్చుకున్న ముప్పు ★

దుగానీ చూచివుంటే నాయనమ్మ ముఖం 'నిక్కోపానోన్నా' కళ్ళలోని నిరాశనో క్షించి వుండేవాణ్ణి.

* * *

అప్పటికేమో తప్పింది గానీ, ఆ తప్పన్నా ననుకున్న ముప్పు గొప్పగా రాత్రికి ఎదురయింది.

"ప్రొద్దుట అడిగిందానికి జవాబు చెప్పంరా!" అంది నాయనమ్మ కించిత్ సాధిరంగా.

కానీ నేనావిడఅధికారం చూసి పూర్తిగా దిరిపోలేదు. నాకున్న యావత్తు తెలివితేట్ని వుపయోగించి ఒక కత్తిలేని వేటయిన అబద్ధం నాలుక చివరే వుంచుకున్నాను.

"నీకో విషయం చెప్పాలి నాయనమ్మా! ప్రొద్దుటే చెబుదామనుకున్నాను. కానీ... నువ్వేమనుకుంటావోనని..."

"ఏమని? వీలులేదనేనా!" నాయనమ్మ గాండ్రుమంది.

"యిస్సీ! కటకటా! ఎంతమాటన్నావు నాయనమ్మా! డబ్బు నావద్ద లేకపోతే తల తాకట్టు పెట్టయినాసరే నీకు కాశీ విశ్వేశుని దర్శనం చేయించనా! అదిగాదు నాయనమ్మా!..."

"ఏమిట్రా నాయనా!"

"మరి... మరి నువ్వు గంగలో మునిగితే అక్కడే చచ్చిపోతావుట."

పకోడీలో విరపకాయ కొరికినట్లుగా యెగిరిపడింది శ్రీమతి, నాయనమ్మ యెగిరిపడ లేదు. కూర్చున్నచోటే వుంది.

"నిజంగానట్రా!" అదోరకంగా ప్రశ్నించింది నాయనమ్మ.

"అవునట... చాలమంది చెప్పారు" అన్నాను నాయనమ్మవైపు చాల జాలిగా చూస్తూ.

"ఎంత అదృష్టంరా! నాజన్మ తరించింది. కాశీలో చావంటే కైలాసమే! ఆహా... ఎంత అదృష్టంగా వుంది శంకరం" నాయనమ్మ మహదానందంతో అంది.

నాకళ్లు బైర్లుగమ్మాయి. తల దిమ్మెక్కిపోయింది. కలో నిజమో తేల్చుకోవడానికి కంచంలోని పచ్చడి కొంత నాలికకు తగిల్చాను.

"కాదుసుమా! కలకాదుసుమా!" అంది నాలుకమీద పచ్చడి.

"అందుకే నాయనమ్మా! నువ్వు వెళ్లొద్దు! ఇంతమంది వుండగా నిన్ను దిక్కులేని చావు చావనిస్తామా?" చీకట్లోకి నివరిరాయి విసిరాను.

"శివశివా! కాశీలో చావు దిక్కులేని చావట్రా! నాకా విశ్వేశుడే అన్నీ. నేను వెళ్ళనే వెళ్లాలి! నువ్వు డబ్బివ్వకపోతే పోయే. నా మెళ్లో 'నాను' అమ్మేసయినా సరే నేను వెళ్లితీరుతాను," అంది నాయనమ్మ.

"నువ్వెళ్లకత్తయ్యా.. ఆం..." కలకంఠ వనూకలకోకిలస్వరంతో ఆరున్నర మధ్యమంలో యేడుపు లంకించుకుంది శ్రీమతి.

"ఎందుకుతల్లీ యేడుస్తావు! పోయేనాకు పూచిక పుల్లయినా వెంటరాదు, అన్నారు మునుపటికెవరో. గంగమ్మతల్లి ఒడిలో చావాలంటే యెంతో పుణ్యం ఉండాలితల్లీ నన్ను వెళ్ళనివ్వండి," శ్రీమతిని ఓదారుస్తూ అంది నాయనమ్మ.

శ్రీమతి లకుబద్ధంగా యెక్కిళ్లు ప్రారంభించింది.

"ఏమండీ! అత్తయ్యను ఒంటరిగా పంపకండి... అలాగయితే నేనూ వస్తాను" ఏడుపు మధ్య వీలుచేసుకొని అంది శ్రీమతి.

నా నెత్తిన బ్రహ్మసముద్రం గుమ్మడి పండంత పిడుగు పడ్డట్లయింది.

"మనల్ని కాదని నాయనమ్మ మాత్రం ఎలా వెడుతుంది! నాయనమ్మా! నువ్వు వెళ్లకు నాయనమ్మా!" అన్నాను యేష్ట్వాసం కోసం ప్రయత్నిస్తూ.

"కాదనకు నాయనా! మహనీయులకే కాశీలో చావురాదు. కాశీలో చావాలని వెళ్లిన యెందరో అక్కడ చచ్చేయోగం లేక తిరిగి వచ్చేస్తుంటారుగు. నిజంగా నాది పురాకృతం! కాదనకు నాయనా?"

"అత్తయ్యా!... ఆ... ఆ..." శ్రీమతి


పామొలివ్ భారత దేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములతో తయారైనది

మీ సౌందర్య పోషణ కొరకు!

ఇప్పుడు తాజాయైన పూల సువాసనతో కూడినది!




పామొలివ్‌యొక్క సమృద్ధియగు మీగడవంటి నురుగు మీ దేహమందలి మలినమును శుభ్రముగా పోగొట్టును. ఎందుచేతననగా దానిలో నుండే సౌందర్య పోషక తైలములు మీ చర్మమును శుద్ధి క్రొత్త ఆకర్షణను చేకూర్చును. దానియొక్క తాజాయైన పూలసువాసన చాలా సేపు ఘుమఘుమలాడుచు మీ శరీరమందు నిలచును. పామొలివ్ సబ్బును వాడి మీ చర్మమును మృదువుగా, లేతగా మరియు యౌవ్వనవంతముగా ఉంచుకొనండి.

పామొలివ్ సౌందర్యము నిచ్చు సబ్బు

సబ్బుకంటేగూడ... ఇది ఒక సౌందర్య పోషణ!

యేశ్వ.

"డబ్బా ?.. !.. ?" నా బాధ.

*　　　*　　　*

ఇంట్లో మొదట నాయనమ్మగారి సహాయ నిరాకరణం ప్రారంభమయింది. కతిపయాది నాల తర్వాత భోజన బహిష్కారంగా మార్పబడింది. తర్వాత యీ వుద్యమాలు సత్యాగ్రహ రూపం ధరించాయి. అందుకు శ్రీమతి శోకమూర్తి రూపం ధరించింది. నేనుమాత్రం యీ గోల భరించలేక పోయ్యాను.

ఇంట్లోవున్న వంద పుచ్చుకొని నాయనమ్మను భాగీరథమ్మ సహితంగా కాశీకా విశ్వేశుని దర్శించి, గంగలోన క్రుంకులిడి రమ్మన్నాను,

"నా బంగారుతండ్రీ!" అంది నాయనమ్మ.

"సనేమిరా!" అంది శ్రీమతి.

"ఏమిటి ?" అన్నాను.

"అత్తయ్యను ఒంటరిగా పంపకండి" అంది.

"ఆవిడకు గురుస్థానంలోవున్న సౌభాగ్యవతి భాగీరథమ్మగారున్నారుగా!" అన్నాను.


"అదిగాదండీ! గంగలో పడిపోకుండా బట్టుకోవడం ఆవిడ చేతేమవుతుంది. ఆవిడనే ఒకారు పట్టుకోవాలి! మీరు వెళ్లి అత్తయ్యను దక్కించుకురండి." శ్రీమతికి కంఠంలోదాకా వచ్చింది యేడుపు.

"అలాగయితే యాత్ర మానుకోమను. నేనెలా వెళ్లడం ? నాకు శలవులేదే !" ఇసుక పట్టిలోగూడా బంగారం పండిస్తాడు నాలాంటి బుద్ధిమంతుడు.

"అదేమిటండీ అలాగంటారు! పదిహేను దినాల్లో యెలానూ వేసవిశలవు లొస్తున్నాయిగదా !" శ్రీమతి అధారిటీ మండబెట్టి నా పద్మవ్యూహాన్ని పూదేసింది.

"ఇదిగో చూడు! నువ్వు వెయ్యి చెప్పు, లక్ష చెప్పు. నేను వెళ్లడం సాధ్యంకాదు, కాదు, కాదు!" అంటూ లేచి వీధిలో కెళ్లి పోయ్యాను.

నాయనమ్మ కాశీలో గంగలో చచ్చి తీరాలంటుంది. ఆవిడ వొంటరిగా వెళ్లకూడదంటుంది శ్రీమతి. అలాగయితే యాత్ర మానేయమంటాడీ బుద్ధిమంతుడు. ఇలా రోజుకోసారి రాజుకొనే యీ గోల పదిహేనుసార్లు పునరావృత్తమయేసరికి రోజుకుంటూ వచ్చేశాయి వేసవి శలవులు. అవచ్చేసిన శలవులకు యేడ్పులతో స్వాగతాలు, స్వగతంగా తన కర్మను నిందించుకోవడాలు అతిశయించాయి. శ్రేయోభిలాషుల సలహాల మీద నేను, నాయనమ్మా కాశీయాత్ర చేసి



"వసంత పంచమి"

చిత్రం: కల్యాణప్రసాద్ శర్మ

రావడానికి నిశ్చయించాము. నేనుతప్ప యింట్లో అందరూ ఆనందించారు.

ఇంట్లోని వందకు బయటి వంద (అందుకుగాను ఖర్చు 10 నయాపైసాల రెవిన్యూ స్టాంపు మాత్రం) కలిసి కాశీయాత్ర చేసి వచ్చాము. ఎంత ప్రయత్నించినా నాయనమ్మ గంగలో చావలేకపోయింది. నాయనమ్మను గంగలో వదలవలసిందిపోయి గంగనే ఒక చిన్న బిందెలో పట్టి మాయింటికి తెచ్చేశాము.

"అత్తయ్య తిరిగొచ్చిం"దని శ్రీమతి సంతోషం.

వాచీ లేకపోతే పోయె, అప్పెలా తీర్చుతామని నా చింత.

కాశీలో కన్ను మూయలేదని నాయనమ్మ దుఃఖం.